# వజ్రం (డైమండ్)

- జ్యోతిష్యరత్న డా॥వేణుగోపాల్ రావు వీరమనేని

పరిచయం : వజ్రాన్ని రవ్వ అని, హీర అని కూడ పిలుస్తారు. వజ్రం స్వచ్ఛమైన మెరుపుతో గూడిన తెలుపురంగులో ఆకర్షణంగా ఉంటుంఉది. తెలుపు వర్ణంగాక లేతపచ్చ, లేత నీలి రంగులలో కూడ ఇవి లభిస్తాయి.

వర్గీకరణ: వజ్రాలను రెండు రకాలుగా వర్గీకరిస్తారు. మొదట వర్గీకరణలో బ్రాహ్మణ, క్షత్రీయ, వైశ్య మరియు శూద్ర జాతులుగాను, మరొక వర్గీకరణలో పురుష, స్త్రీ మరియు నంపుసక జాతి వజ్రాలుగా విభజింతురు

బ్రాహ్మణజాతి : మల్లెపువ్వు వంటి తెలుపు వర్ణంతో గూడినవి, వీటిని ధరించినట్లయితే అష్టసిద్ధులు, పేరు ప్రఖ్యాతులు పొందుతారు. సాంఘిక సంస్కర్తలుగా మత ప్రవక్తలుగా ప్రావీణ్యత నొందుతారు.

క్షత్రియ జాతి : చింత చిగురు వంటి లేత ఎరుపు రంగులో ఉండును. వీటిని ధరించిన వారికి రోగములు నయమగును. ధైర్యవంతులు కాగలరు, ప్రజలను ఆకర్షించే శక్తిని పొందుదురు. రాజులకు, రాజకీయ నాయకులకు మేలు చేస్తుంది.

వైశ్యజాతి వజ్రం : బంగారపు వర్ణంలేక లేత పసుపు వర్ణంతో కూడి ఉండును. ఇవి ధరించిన వారికి వ్యాపారంలో లాభం, కుటుంబంలో సౌఖ్యాలు, ధనధాన్యాము సంపాదనలో ఉన్నతిని పొందుదురు. పారిశ్రామిక వేత్తలకు ఈ రకపు వజ్రం చాలా మేలు చేయును.

శూద్ర జాతి వజ్రం: కొంచెం లేత నీలివర్ణంలో ఉండి ముదురు రంగుగా కన్పించును. ఈ జాతి వజ్రం అంత మంచిదికాదని చెప్పుదురు. ఇవి ధరించిన వారు ఇతరులకు సేవ చేయడంలో ఆనందిస్తారు.

పురుష జాతి వజ్రం : ఎనిమిది తలములు, ఆరు కోణములు కలిగి నీటిపై ఇంద్రధనస్సులోని ఏడు రంగులను ప్రతిబింబింప చేయును. గుండ్రముగా తేలికగా, ఉన్నటువంటిది.

స్త్రీ జాతి వజ్రం : రేఖలు, బిందువులతో గూడి 6 కోణములుండునది.

నపుంసక వజ్రం : 3 కోణములు మాత్రమే కలది. పురుష జాతి వజ్రం కన్నా భారం గలది మూలలు అణిగి, మధ్య భాగం ఉబ్బి, కొద్ది నలుపురంగుతో కూడి ఉంటుంది.

లభ్యత చరిత్ర : ప్రపంచంలోనే మొదటి సారిగా భారతదేశంలో కనుగొనడం జరిగింది. అందులోనూ ఆంధ్రప్రదేశ్‌లో గోల్కొండ రాజ్యంలో లభించేవి. 200 కీ.మీ. విస్తీర్ణంలో గోల్కొండ చుట్టూ ప్రక్కలా వజ్రపు గనులుండేవి. ప్రస్తుతం అనంతపురం జిల్లాలోని వజ్ర కరూర్, గుంటూరు జిల్లా కృష్ణానదీ పరివాహక ప్రాంతం కోల్లూరులో వజ్రపు గనులున్నాయని తెలుస్తుంది. 1725వ సంవత్సరంలో "బ్రెజిల్"లో వజ్రపు గనులు కనుగొని 1756లో వాణిజ్య పరంగా అభివృద్ధి చెందే వరకు ప్రపంచలోని అన్ని దేశాలకు భారత్ నుండే సరఫరా జరిగేవి. 1867వ సంవత్సరం తదుపరి దక్షిణఆఫ్రికా గనుల నుండి వజ్రాలు లభించాయి. దక్షిణఆఫ్రికాలో వజ్రాలు గనులలోనే గాక నేల మీద గూడ లభిస్తాయి. ఈ ప్రదేశాలలోనే గాక ఆఫ్రికా దేశాలు, బోట్స్‌వానా, ఆస్ట్రేలియా, సిరియా, ఘణ, అంగోలా, టాంజానీయా దేశాలలో లభిస్తున్నాయి. జింబాబ్వేలోని, పురాతన నదీ తీరాలలో గూడ వజ్రాలు లభిస్తున్నాయి. కాని భారత్‌లో లభించే వజ్రాలకు ప్రపంచంలో నుంచి విలువ ఉన్నది.

పురాతన కాలంలో (శాస్త్రంలో కందరి రచనల ప్రకారం) కృతయుగంలో హిమాలయాల్లోనూ, త్రేతాయుగంలో కోసభ దేశమునందు, ద్వాపర యుగంలో సౌండ్రక, సౌరర్ష, దేశాలలోను కలియుగంలో విరాట, సింధూ మొదలైన దేశాలలో లభించాయని చెప్పుదురు.

పురాణం - వజ్రం : వరాహమిహిరుడు చెప్పినట్లు వజ్రలను భగవంతుడు ఉపయోగించే వాడు. ఇంద్రుడు '6' భుజాలు గల తెల్లటి రంగు వజ్రం ధరించినాడని, యముడు సర్వముఖాలుగా ఉన్న నలుపు రంగు వజ్రాన్ని ధరించాడని, విష్ణువు నీలము - పసుపు రంగు కలిగిన వజ్రాన్ని ధరించినాడని చెప్పుదురు. వరుణుడు గోధుమ వర్ణం, బాదాం ఆకారపు వజ్రాన్ని ధరించినాడని, అగ్నిదేవుడు త్రికోణాకారపు వజ్రాన్ని ఉపయోగించివాడని, వాయుదేవుడు కంకి రూపంలో వజ్రాన్ని వాడివాడని చెప్పుదురు.

వజ్రం చాలా గట్టిదని, దానిని కోయడానికి వజ్రాన్నే ఉపయోగిస్తారని తెలుసు. అందుకని భలిష్టానికి, దృఢత్వానికి, ప్రతిరూపంగా వజ్రం, వజ్రాయుధం అనే పదాలను చాలా మంది ఉపయోగిస్తారు. పురాణాల్లో ఇంద్రుడు వజ్రాయుధం ఉపయోగించాడని ఎన్నో కథలలో మనం చదువుకున్నాం.

వజ్రం - నిర్మాణం : వజ్రం రసాయన శాస్త్రపరంగా (సాంకేతిక శాస్త్రపరంగా) కార్బన్ పరమాణువుల సమ్మేళనం, మెత్తదైన, గ్రాఫైట్, అతిగట్టిదైన డైమండ్ రెండునూ కార్బన్ పరమాణువుల సమ్మేళనంతో ఏర్పడినవే గాని వాటి అమరికలోని తేడానే వజ్రానికి గట్టితనానిస్తుంది. ఈ పరిమాణువుల మధ్య నత్రజని వాయువు ఉన్నట్లయితే లేత పసుపు వర్ణంలోను, బోరాన్ ఉన్నట్లయితే నీలిరంగులో వజ్రాలు కనిపిస్తాయి. భౌతిక శాస్త్రపరంగా చూసినట్లయితే గట్టితనం 10, గురుత్వము 3.52, వక్రీభవ సూచి 2,4175, గట్టితనం మరియు వక్రీభవన సూచీలు మిగతా రత్నాల కన్నా అధికం కృత్రిమ వజ్రాలను అనేక పద్ధతుల ద్వారా గాని, మిగతా రత్నాలను మార్చడం ద్వారాగాని, గ్రాఫైట్ నుండి గానా తయారు చేయుదురు. ఉదాహరణకు గ్రాఫైట్ (కార్బన్ పరమాణువుల సమ్మేళనం)ను ఒక లక్ష పి.ఎస్.ఐ. వత్తిడితో 2700$_{c}$ వేడి వద్ద వజ్రంగా మారుస్తారు. మొదటి సారిగా 1955లో గ్రాఫైట్ నుండి కృత్రిమ వజ్రాన్ని తయారు చేశారు. ప్రస్తుతం నగల షాపులలో అమ్మే మరియు కొన్ని నగలలో పొదిగే అమెరికన్ డైమండ్‌లు సహజసిద్ధమైనవి కాదు, వాటిని జిర్కోనియమ్ ఆక్షైడ్‌తో తయారు చేస్తారు. ఇవి సహజమైన వాటి కన్నా ప్రకాశవంతంగా ఉంటాయి. వాటిని కోయడం చాలా సులువు ఇవి మైత్తనైనవి.

కోహినూర్ వజ్రం : కృష్ణా నదీ తీరంలోని కొల్లూరులో లభించిన అతిప్రాముఖ్యమైన, అతి విలువైన వజ్రం. ఇది 765 క్యారెట్లు ఉండేడిదని తెలుస్తున్నది. దీనిని గోల్కొండ నవాబు ఢిల్లీ సుల్తాన్ అయిన షాజహాన్‌కు బహుమానంగా ఇచ్చాడు. అప్పుడు దాని విలువ 2,16,000 రూ॥లు చరిత్రలో రోజులు మారిన తదుపరి 1849 సంవత్సరంలో ఇక్కడి బ్రిటిష్ పాలకులు బ్రిటిష్ మహారాణికి బహుమతిగా పంపినారు. ఆ వజ్రాన్ని 108.93 క్యారెట్ల వరకు తగ్గించి మహారాణి కిరీటంలో ఉపయోగించిందని అంటుంటారు.

వజ్రం - పరీక్ష : ఇనుప దిమ్మెపై ఉంచి సమ్మెటతో బలంగా కొట్టినా గట్టిగా ఉండవలెను. స్వచ్ఛమైన వజ్రం నీటిలో మునగదు, వేడిపాలలో వజ్రాన్ని వేసినప్పుడు పాలు త్వరగా చల్లారుతాయని అంటారు.

వజ్రం - దోషం : వజ్రంలో రెండు రకాల దోషాలుంటాయని అంటారు. అవి 1. ముంద్రము - స్వచ్ఛంగా ఉండదు, కాంతి హీనంగా, కోణములు, అంచులు లేకుండా ఉంటుంది.

2 కాకపదము : వజ్రం లోపలికి కాకి పాదం వలె చారికలు ఉన్న యెడల కాక పద దోషం అని అంటారు.

ఆయుర్వేదం - వజ్రం : ఆయుర్వేదంలో వజ్రానికి, వజ్ర భస్మానికి మంచి స్థానం ఉంది. వజ్రపు భస్మంను సేవించిన ఎడల నరాలలో బలం పెరిగి మంచి దాంపత్య సుఖాన్ని అనుభవింతురు. ఆయువు, బలము, రూపం, శరీరం సౌఖ్యాలను కలుగచేయుట ద్వారా సర్వరోగ నివారిణిగా పనిచేయును.

వజ్రం - శుద్ధి :

1. ముడి వజ్రాన్ని 24 గం॥లు ఆవు పాలులో గోవు మూత్రంలో 24 గం॥లు పంచామృతంలో 24గం॥లు పసుపు నీటిలో నానపెట్టినను శుద్ధి ఆగును.
2. నేల నేము రసంలో, ఉలువ చారులో నానబెట్టినను వజ్రం శుద్ధి అగును.

వజ్రం - భస్మం : వజ్రంను వాకుడు దుంపరసంలో 24 గంటలునానబెట్టి, దానికి పేడను చుట్టి పేడను చేర్చి రాత్రి అంతయు పుటం వేయగా భస్మం అగను.

3. ఉలవ గంజిలో సైందవ లవణం వేసి అందులో వజ్రాన్ని నానబెట్టి పుటం వేసి భస్మం చేయవచ్చు.
4. తమలపాకులు, ప్రత్తి వేళ్ళు మెత్తగ నూరి ముద్దగా చేసి రేగు ఆకులో వజ్రం మరియు ఆ ముద్దను చేర్చి పుటం వేయగ భస్మం అగును. వజ్ర శుద్ధి మరియు వజ్ర భస్మం అను పురాతన ఆయుర్వేద శాస్త్రాల ప్రకారం వివరించడం జరిగింది.

జ్యోతిష్య శాస్త్రం - వజ్రం : జ్యోతిష్యం ప్రకారం వజ్రం శుక్రునికి సంబంధించినది, గావున శుక్రుని గురించి క్లుప్తంగా తెలుసుకుందాం. శుక్రుడు ప్రభావం చూపించు విషయాలు ముఖ్యంగా కళత్రము, వివాహం, స్త్రీ-సౌఖ్యం, కామము, భోగము, వాహన సౌఖ్యము, భాగ్యము, కళత్ర సౌఖ్యము, కీర్తి, రాజ్యం, నైపుణ్యం, శుక్రుడు శరీరంలోని జలసంబంధ మూలకాల (స్రావకాల)పై ప్రభావం చూపిస్తూ అనారోగ్యానికి గురి చేయును. అవి మూత్ర రోగం, మోహరోగము, కామ వికారం, స్త్రీల బహిష్టు రోగం సుఖ సంబంధ వ్యాధులు కలుగవచ్చు.

అన్ని రత్నాలకంటె వజ్రం నుంచి వచ్చు కాస్మిక్ కిరణాలు మానవ శరీరంలోకి సులభంగా చొచ్చుకొని పోగలవు. ఆశక్తి పైన వివరించిన వ్యాధులను నయం చేయవచ్చునని చెప్పుదురు. శుక్రునికి సంబంధించిన ఈ

రత్నాన్ని ధరించినచో ఈ క్రింది ఫలితాలు కలుగవచ్చు. వజ్రం నుండి వచ్చు కాస్మిక్ కిరణాల ప్రభావము స్పెర్మ్‌లపై, మ్యూకస్‌పై, ఇంద్రియంపై, హార్మోన్‌లపై అధిక ప్రభావం చూపుతుంది.

జాతకుడికి శుక్రుడి బలహీనుడైతే స్త్రీ సౌఖ్యము లేకపోవడం, భార్య వియోగం, కుటుంబ కలహాలు, స్త్రీ మూలక తగాదాలు గర్భధారణఆటంకములు, సెక్స్ సమస్యలు ఉండవచ్చు. గృహాలలో శుభ కార్యాలు జరుగకపోవచ్చు. వివాహం ఆలస్యం గావచ్చు. అయినను భార్యాభర్తల మధ్య అత్తామామల మధ్య మనస్పర్థలతో విడిపోనూవచ్చు.

పై వాటన్నింటి నుండి బయటపడడానికి వజ్రం ధరింజచవచ్చు. ఇది కుజదోష పరిమానం గూడ చేస్తుందని కొందరందురు. పై రుగ్మతలు, ఆటంకములు శుక్రుని ప్రభావమో, మరే ఇతర కారణాల వలననో రావచ్చుగాని, అన్నింటికి, అందరూ వజ్రాన్ని ధరించాలనడం మంచిది గాదు సుమా! వజ్రాన్ని ధరించవలసిన వారికి కొన్ని నిబందనలు ఉన్నాయి. వాటిని జ్యోతిష్య మరియు సంఖ్యా శాస్త్రాలపరంగ పరిశీలిద్దాం.

శుక్రుడు అధిపతిగా ఉన్న భరణి, పుబ్బ, పూర్వాషాడ నక్షత్రములలో జన్మించిన వారు ధరింపవచ్చు. జీవితాంతం మంచి స్థితిలో ఉంచడానికి ప్రయత్నిస్తుంది. శుక్రుడు అధిపతిగా ఉన్న వృషభం, తులా లగ్నంలో జన్మించిన వారు ధరించినచో ఆరోగ్యం బాగుపడి అనందంగా జీవిస్తారు. చాంద్రమానం ప్రకారం - జన్మరాశి వృషభం, తుల అవుతుందో వారునూ వజ్రం ధరించవచ్చు. శుక్ర మహాదశ జరుగుతున్నప్పుడు జాతకరీత్యా శుక్రుడితో ఇబ్బంది ఉన్నను, వజ్రమును ఉపయోగించి ఉన్నత శిఖరాలను అందుకోవచ్చు.

శుక్రుడు 11వ ఇంటి అధిపతిగా ఉన్నప్పుడు వజ్రం ధరించినచో ధనధాన్యాదులు, 10వ ఇంటి అధిపతిగా ఉన్నప్పుడు వృత్తివ్యాపారంలో అభివృద్ధి, 9వ ఇంటి అధిపతిగా ఉన్నప్పుడు సుఖసంసారం, సంతోషకరమైన జీవతమును పొందవచ్చు. ఎవరి జాతకంలో శుక్రుడు శుభ స్థానాలందుండునో వారు ధరించవచ్చు. పాప స్థానంలో ఉన్నను శుక్రుడి దుష్ఫలితాలను ఆపి వేయవచ్చును. చెడు మాత్రం చేయడనే చెప్పుదురు.

మేషలగ్న జాతకుల గురించి తెలుసుకున్నట్లయితే శుక్రుడు పాపి, మారకుడు 2, 7 స్థానాలకు అదిపతి అయినప్పుడు వజ్రాన్ని దరింపవద్దు. కాని శుక్రుడు ఉచ్చలో ఉన్నప్పుడు దశ జరుగుతున్నప్పుడు గాని వజ్రం ధరించినను దుష్ఫలతాలు తగ్గవచ్చు. వృషభ లగ్నంలో జన్మించిన వారికి వజ్రం మంచి చేయును, లగ్నాధిపతి, 6వ ఇంటి అధిపతి శుక్రుడు అయినందున, వీరు వజ్రం పచ్చతోకలిపి ధరించవచ్చు. మిధున లగ్నజాతకులు గూడ వజ్రాన్ని ధరించవచ్చు. లగ్నాధిపతి బుధునికి సంబంధించిన పచ్చతో కలిపి ధరింపవచ్చు. కర్కాటక లగ్నజాతకులు శుక్రుడు పాపి (4, 11వ అధిపతి), వజ్రం ధరించడం మంచిది గాకపోవచ్చు. శుక్రుడు ఉచ్చతో దశ జరుగు తున్నప్పుడు గాని ధరించవచ్చు. సింహలగ్నానికి (3వ, 10వ అధిపతి) శుభం. వజ్రం ధరింపవచ్చు. కన్యాలగ్నం (2, 9వ అధిపతి) మంచిది. తులా లగ్న జాతకులు జీవితాంతం

ధరించవచ్చు వృశ్చిక లగ్నజాతకాలు వజ్రాన్ని ధరింపక పోవడం మంచిది. ధనుర్లగ్న జాతకులు శుక్రుడు స్వస్థానంలో ఉన్నప్పుడు లేక దశా సమయంలో ధరించవలెను, శుక్రుడికి శత్రువైన గురుడు ఈ లగ్నాధిపతి, మకరలగ్నం (5, 10వ అధిపతి) జాతకాలకు విపరీత యోగకారుడు నీలంతో కలిపి వాడినచో మంచి జరుగుతుంద. కుంభలగ్నం (4, 9ల అధిపతి)లో జన్మించిన వారికి మంచిది గాకపోవచ్చు. సంఖ్యాశాస్త్రం ప్రకారం అయితే మే నెల 15 నుండి జూన్ 15 తేదీల మధ్య జన్మించిన నాకు గాని 6, 15 మరియు 24 తేదీలలో జన్మించిన నాకు ధరింపవచ్చు. భరణి నక్షత్రం 2,4,5,6,7,8 తేదీలలో జన్మించిననాకు, రోహిణీ నక్షత్రం 5,6,8 తేదీలలో, మృగశిర నక్షత్రం 1,2 పాదాలలో 2,4,5,6,8,7 తేదీలలో జన్మించిన వారు ధరించవచ్చు పుబ్బ నక్షత్రం 2,4,5,6,7,8 తేదీలలో జన్మించినవారు. చిత్తా నక్షత్రం 3,4 పాదాలలో 2,4,5,8,7 తేదీలతో కలిసి ఉన్నప్పుడు జన్మించిన వారు వజ్రాన్ని ధరించవచ్చు. స్వాతి 2,5,6,7,8 తేదీలు, విశాఖ 2,4,5,6,7,8 తేదీలు మరియు పునర్వసు 2,4,5,6,7,8 తేదీలలో జన్మించిన నాకు వజ్రాన్ని ధరించిన మంచిది. ఏ నెలలో నైన 1,10,3,12,30,21,9,18,27 తేదీలలో జన్మించిన వారు మాత్రం వజ్రాన్ని ధరించకపోవడం మంచిది. కెంపు, ముత్యం పగడం మరియు కనక పుష్యరాగంలతో కలిపి వజ్రాన్ని ధరించవద్దు.

ఉంగరం తయారు చేయు విధానం : 1.0 లేదా 1.5 క్యారెట్ బరువు గల స్వచ్ఛమైన వజ్రాన్ని శుక్రవారం శుక్ర హోర సమయంలో కొని, ప్లాటినం లేక వెండితో చిటెనవ్రేళికి సరిపోయే ఉంగరం చేయించాలి. ఉంగరంపై వజ్రం

పొదిగె స్థానంలో నక్షత్రాకారంలో గుంట చేయవలసి వుంది. కొందరి అభిప్రాయం ప్రకారం వజ్రపు ఉంగరాన్ని ఉంగరపు వ్రేళికి ధరించకుండా మధ్య వ్రేళికి ధరింపవచ్చును. ఏ రత్నం అయినను ఉంగరంలో పొదిగెటప్పుడు ఆ రత్నం మన శరీరానికి తాకే విధంగా అమర్చాలి. ఏ రత్నాన్ని అయినను నగల షాపులో కొన్న దానికి సంబంధించిన దృవీకరణపత్రాన్ని విడిగా పొందవలెను. వజ్రం అయినచో పరీక్షా యంత్రంలో స్వచ్ఛమైనది అవునా కాదా అని పరీక్ష చేయించి కొనడం మంచిది. వజ్రం బరువు పెరుగుతూ ఉంటే ధర అధికమవుతుంది.

వజ్రం పూజా విధానం : శుక్రవారం శుక్రహోరలో ఉదయం 6-7 గంటల మధ్యలో గాని మధ్యాన్నం 1-2 గంటల మధ్యలోగా పూజించవలయును.

పూజా సామాగ్రి : 1. వెండి ప్లేటు 2. నీలం లేక బూడిద వర్ణపు వస్త్రం 3. బొబ్బర్లు 4. గంధం 5. కుంకుమ 6. 5 రకాల పుష్పాలు 7. 5 రకాల ఫలంలు 8. 5 రకాల తీపి పదార్థములు 9. 30 తమలపాకులు 10. 5 వస్త్రంలు 11. అరటి బిల్లలు 12. వక్కలు 13. పసుపు కొమ్ములు.

పూజా విధానము : పూజ గదిలో ప్లేటును ఉంచి ప్లేటుపై వస్త్రంను పరిచి ఆవస్త్రంపూ బొబ్బర్లు పోసి వాటిపై గంధం, కుంకుమలతో అలంకరించిన వజ్రపు ఉంగరపు ఉంగరం ఉంచవలెను.

లక్ష్మి మంత్రం ను 108 పర్యాయాలు, శుక్ర మంత్రం ను 108 పర్యాయములు పఠిస్తూ పుష్పాలతో గాని బొబ్బర్లతోగాని పూజించాలి.

5 గురు ముత్తైయిదువలకు పైన వివరించిన 5 వరకాల వస్తువులను పంచి ఉంగరంను దరింపవలెను.

లక్ష్మిమంత్రం : మహా దేవిచ విద్మహే
విష్ణు పత్నేచ ధీమహీ
తన్నో లక్ష్మి ప్రచోదయాత్

శుక్రమంత్రం : అశ్వ ధ్వజాయ విధ్మహే
ధనుర్ హస్తాయ ధీమహీ
తన్నో శుక్ర ప్రచోదయాత్